# 5. భారతదేశం - ఆధునిక ప్రపంచం

1. భారతదేశంలో ఆధునిక యుగం ఏ శతాబ్దంలో ప్రారంభమైంది?
   ఎ) 17వ  బి) 18వ  సి) 19వ  డి) 20వ
2. భారతదేశాన్ని యూరోపియన్లు సులభంగా వశపర్చుకోవడానికి కారణం?
   ఎ) బలమైన నౌకాదళం లేకపోవడం  బి) సమర్థవంతమైన సైన్యం లేకపోవడం
   సి) భారతీయ రాజుల్లోని అనైక్యత  డి) పైవన్నీ
3. ''క్రూసేడులు'' అంటే?
   ఎ) మత యుద్ధాలు  బి) మత సంబంధ సమావేశాలు
   సి) యుద్ధంలో ఉపయోగించే ఆయుధాలు  డి) పైవన్నీ
4. అమెరికాను కనిపెట్టిన వారు?
   ఎ) వాషింగ్టన్  బి) మాజీలాన్  సి) కొలంబస్  డి) వాస్కోడిగామా
5. ''విప్లవం'' అంటే?
   ఎ) తిరుగబడటం  బి) అన్యాయాన్ని ప్రశ్నించడం
   సి) ఆకస్మిక మార్పు  డి) న్యాయాన్ని అడగటం
6. భారతీయ మహిళలను వివాహం చేసుకొమ్మని పోర్చుగీసులను ప్రోత్సహించిన భారతదేశంలో పనిచేసిన పోర్చ్‌గీసు గవర్నర్?
   ఎ) ఆల్బుకర్క్  బి) డూప్లే  సి) రాబర్ట్ క్లైవ్  డి) కౌంట్-డి-లాలీ
7. భారతదేశంలో ఆంగ్లేయులకూ, ఫ్రెంచి వారికీ మధ్య సంఘర్షణకు కేంద్రస్థానమైన పట్టణం?
   ఎ) మద్రాస్  బి) మచిలీపట్నం  సి) పుదుచ్చేరి  డి) ఆర్కాట్
8. పాండిచ్చేరిలో ఫ్రెంచి కంపెనీ వ్యవహారాలు చూసినవాడు?
   ఎ) కౌంట్-డి-లాలీ  బి) డూప్లే  సి) విలియం జార్జి  డి) బుస్సీ
9. హైద్రాబాద్ సింహాసనం కోసం వారసత్వ యుద్ధం ఎవరెవరి మధ్య జరిగింది?
   ఎ) చందా సాహెబ్ - అన్వరుద్దీన్  బి) అన్వరుద్దీన్ - మహమ్మదాలీ
   సి) నాసిర్ జంగ్ - ముజఫర్ జంగ్  డి) ముజఫర్ జంగ్ - సలాబత్ జంగ్
10. ఫ్రెంచి వారు బలపర్చిన హైద్రాబాద్ నిజాం?
   ఎ) ముజఫర్ జంగ్  బి) నాసిర్ జంగ్  సి) మహ్మదాలీ  డి) చందాసాహెబ్
11. ఏ యుద్ధం తర్వాత హైద్రాబాద్ నిజాం ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు ఇచ్చాడు?
   ఎ) మొదటి ఆంగ్లో-మైసూర్ యుద్ధం  బి) రెండవ ఆంగ్లో-మైసూర్ యుద్ధం
   సి) మూడవ కర్ణాటక యుద్ధం  డి) నాల్గవ కర్ణాటక యుద్ధం

12. వేటిని ఆధారంగా చేసుకుని భారతదేశ చరిత్రను ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాలుగా విభజించారు?
ఎ) సామాజిక పరిస్థితులు బి) రాజకీయ-ఆర్థిక పరిస్థితులు
సి) భారతీయ సంస్కృతులు డి) పైవన్నీ

13. ప్రపంచంలో ఆధునిక నాగరికత లక్షణాలు ముందుగా ఏ ఖండంలో కనిపించాయి?
ఎ) ఆసియా బి) ఉత్తర అమెరికా సి) యూరప్ డి) దక్షిణ అమెరికా

14. వివిధ ఆసియా దేశాల నుంచి రకరకాల వస్తువులను కొనుగోలు చేయడానికి యూరోపియన్ వర్తకులకు సహాయపడిన వారు?
ఎ) భారతీయ వర్తకులు బి) అరబ్బు యాత్రికులు సి) సముద్రపు దొంగలు డి) నావికులు

15. ఆసియా దేశాల వాణిజ్యంపై గుత్తాధిపత్యం కోసం యూరోపియన్ వర్తకులు తరచుగా గొడవలు పడడానికి ప్రధాన కారణం?
ఎ) బలాబలాల నిరూపణ బి) విపరీతమైన లాభాలు
సి) స్వదేశీ రాజుల ప్రాపకం పొందడం డి) పైవన్నీ

16. ఆసియా దేశాల వాణిజ్యంపై యూరోపియన్ వర్తకులు తమలోతామే పైచేయి సాధించడానికి అప్పుడప్పుడు ఎవరి సహాయం పొందేవారు?
ఎ) ప్రాంతీయ రాజుల సైన్యం బి) తమ మాతృదేశాల సైన్యం
సి) స్థానిక అటవీ జాతుల సమూహం డి) పైవేవీ కావు

17. బ్రిటీష్ ఈస్టిండియా కంపెనీ ఏ దేశాల కంపెనీలపై ఆధిపత్యం వహించి తమ వర్తక స్థావరాలను భారతదేశంలో స్థాపించారు?
ఎ) ఫ్రెంచి - డచ్చి బి) డచ్చి - పోర్చ్‌గీస్ సి) పోర్చ్‌గీస్ - ఫ్రెంచి డి) పైవన్నీ

18. ఆంగ్లేయులు భారతదేశంలో రాజకీయాధికార స్థాపనకు దోహదపడ్డ అంశాలు?
ఎ) పటిష్టమైన సైన్యం బి) అపారమైన ధనరాశులు
సి) సాంకేతిక నైపుణ్యం డి) పైవేవీ కావు

19. మనదేశంలో మొఘలుల అధికారం అంతరించిన వెంటనే జరిగిన పరిణామం?
ఎ) చిన్న చిన్న రాజ్యాలు ఏర్పడ్డాయి బి) ముస్లిం మతానికి రక్షణ కరువైంది
సి) హిందూ మతానికి పునర్ వైభవం కలిగింది డి) ప్రాంతీయ రాజులు బలపడ్డారు

20. భారతదేశానికి సముద్ర మార్గం కనిపెట్టిన పోర్చ్‌గీసు నావికుడు
ఎ) మాజిలాన్ బి) హెన్సీ సి) వాస్కోడిగామా డి) ఆల్బుకర్క్

21. ఏ సంవత్సరంలో మొదటిసారిగా వాస్కోడిగామా భారతదేశానికి చేరాడు
ఎ) క్రీ.శ. 1493 బి) క్రీ.శ. 1498 సి) క్రీ.శ. 1453 డి) క్రీ.శ. 1458

22. ఆసియాదేశాలలో వర్తకం చేయడానికి ఏర్పడిన యూరోపియన్ సంఘాలు ముందుగా ఏ దేశ సముద్ర తీరప్రాంతంలో తమస్థావరాలను ఏర్పరుచుకున్నారు.

ఎ) ఇండియా బి) ఇండోనేషియా సి) మలేషియా డి) జావా

23. యూరోపియన్ వర్తక సంఘాలు ఏర్పరుచుకున్న స్థావరాలను ఏమని పిలిచేవారు.

ఎ) కాలనీలు బి) ఇండస్ట్రీలు సి) సెంటర్‌లు డి) ఫ్యాక్టరీలు

24. భారతదేశంలో యూరోపియన్లకి ఎలాంటి మార్కెట్‌గా మారింది

ఎ) తక్కువ ధరలకు ముడిసరుకులు సరఫరా చేసే వలసగా

బి) తక్కువ కూలీకి పనిచేసే శ్రామిక బానిసల ప్రదేశంగా

సి) నీలిమందునుఎగుమతి చేసే కేంద్రంగా డి) పైవన్నీ

25. మధ్యయుగ ప్రపంచంలో గ్రీక్ సంస్కృతికి నిలయమైన నగరం

ఎ) గ్రీసు బి) ఏథేన్స్ సి) కానిస్టాంట్‌నోఫిల్ డి) వెనిస్

26. టర్కీసుల్తాన్ కానిస్టాంట్‌నోఫిల్ నగరంపై ఏ సంవత్సరంలో దండెత్తాడు

ఎ) క్రీ.శ 1453 బి) క్రీ.శ 1463 సి) క్రీ.శ 1473 డి) క్రీ.శ 1493

27. కానిస్టాంట్‌నోఫిల్ ఆక్రమణ తర్వాత ఏర్పడని పరిణామం

ఎ) గ్రీక్ పండితులు తమ సాహిత్య గ్రంథాలతో ఇతర దేశాలకు పారిపోయారు

బి) గ్రీక్ పండితులు యూరప్ అంతటా తమ సంస్కృతిని వ్యాపింపజేసారు

సి) యూరప్ అంతటా ముస్లింలకు, క్రైస్తవులకు తరచుగా యద్ధాలు జరగాయి.

డి) పైవేవికావు

28. ''సాంస్కృతిక పునరుజ్జీవనం'' అనగా

ఎ) సంస్కృతి పునరుద్ధరణ

బి) ప్రాచీన నాగరికతను పురజ్జీవింపచేయడం

సి) ప్రాచీన సంస్కృతి సాహిత్యాల పునరుద్ధరణ

డి) సాంస్కృతిక వారసత్వంను పునరుజ్జీవింప చేయడం

29. క్రింది వాటిలో ప్రాచీన రచయిత

ఎ) పెట్రార్క్ బి) వర్జిల్ సి) డాంటే డి) పైవన్నీ

30. రోమన్స్ ప్రాచీన భాష

ఎ) ఇటాలియన్ బి) ఇంగ్లీష్ సి) స్పానిష్ డి) లాటిన్

31. బైబిల్ పఠనం విస్తృతమైన తర్వాత యూరప్ అంతటా ప్రబలిన వాదం

ఎ) మానవతావాదం బి) హేతువాదం సి) మతవాదం డి) జాతీయవాదం

**32. కాన్‌స్టాంట్‌నోఫిల్ తురుష్కుల వశంకావడంతో ఏర్పడిన పరిణామం**

ఎ) యూరప్ వర్తకులు లాభదాయకమైన వాణిజ్య కేంద్రమును కోల్పోయారు

బి) యూరప్ వర్తకులు ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని దేశాలతో వర్తకం చేయడానికి వీలు లేకుండా భూ మార్గం మూసివేయబడింది.

సి) యూరప్ వర్తకులు ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని దేశాలతో వ్యాపారం చేయకుండా సముద్రమార్గం మూసివేయబడింది.

డి) యూరప్ వ్యాపారులు ఆర్థికంగా చితికిపోయి బలహీనులయ్యారు.

**33. పెట్టుబడిదారి విధానం అంటే**

ఎ) ప్రభుత్వం ఉత్పత్తి, పంపిణిని ప్రజల కోసం, ప్రజలకే స్వంతంచేసే ఆర్థిక విధానం

బి) ప్రైవేట్ వ్యక్తులు తమ లాభార్జన కోసం ఉత్పత్తి, పంపకాలను తమ స్వంతం చేసుకునే ఒక ఆర్థిక విధానం

సి) ప్రభుత్వం తమలాభార్జన కోసం ఉత్పత్తి, పంపకాలను తమ స్వంతం చేసుకునే ఒక ఆర్థిక విధానం

డి) బి, సి

**34. పరిశ్రమలలో యంత్రాలవాడకం మొదట ఏదేశంలో ప్రారంభమైంది**

ఎ) ఇంగ్లాండ్ బి) అమెరికా సి) ఇండియా డి) పోర్చుగీస్

**35. ''సామ్రాజ్యవాద ఆవిర్భావానికి'' దోహదపడిన అంశం**

ఎ) సాంస్కృతిక పునరుజ్జీవనం బి) పెట్టుబడిదారీ విధానం

సి) పారిశ్రామిక విప్లవం డి) పైవన్నీ

**36. ఫ్రెంచి విప్లవానికి స్ఫూర్తి నందించింది.**

ఎ) అమెరికా అంతర్యుద్ధం బి) పారిశ్రామిక విప్లవం

సి) ఇంగ్లాండ్ అంతర్యుద్ధం డి) రష్యన్ విప్లవం

**37. ఆంగ్లేయుల వశం కాకుండా చివరి వరకు పోర్చుగీస్ వారి ఆధీనంలోనే ఉన్న ప్రాంతాలు**

ఎ) గోవా బి) గోవా, డయ్యు, డామన్

సి) గోవా, పాండిచ్చేరి డి) పైవన్నీ

**38. ఫ్రెంచివారి ప్రధాన స్థావరంగా వెలసిల్లిన ప్రాంతం**

ఎ) మచిలీపట్టణం బి) నాగపట్టణం సి) పాండిచ్చేరి డి) మహే

**39. సెయింట్ జార్జికోట ఎక్కడ ఉంది**

ఎ) కోల్‌కతా బి) చెన్నై సి) ఢిల్లీ డి) సూరత్

**40. మూడవ కర్నాటక యుద్ధం జరిగిన కాలం**

ఎ) 1740 – 48 బి) 1748 –51 సి) 1751 – 56 డి) 1756 – 63

**జవాబులు**

1) బి 2) డి 3) ఎ 4) సి 5) సి 6) ఎ 7) డి 8) బి 9) సి 10) ఎ 11) సి 12) డి 13) సి 14) డి
15) బి 16) బి 17) డి 18) డి 19) ఎ 20) సి 21) బి 22) ఎ 23) డి 24) ఎ 25) సి 26) ఎ 27) సి 28) సి
29) బి 30) డి 31) ఎ 32) బి 33) బి 34) ఎ 35) డి 36) ఎ 37) బి 38) సి 39) బి 40) డి

SAKSHI